

కల్యాణోత్సవాలకు అప్పనపల్లి ముస్తాబు 6లో

మూడు జిల్లాలకు.. మూడు



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



కందుల దుర్గేష్



వాసంశెట్టి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముగ్గురిని మంత్రి పదవులు వరించాయి. ముందుగా ఊహించినట్టుగానే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవి లభించింది.. ఇక నిడదవోలు నియోజకవర్గం నుంచి జనసేన నాయకుడు కందుల దుర్గేష్‌కు చోటు దక్కింది.. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన వాసంశెట్టి సుభాష్‌ను అనూహ్యంగా మంత్రి పదవి వరించింది.. ఈ ముగ్గురూ తొలిసారే ఎమ్మెల్యేలుగా ఎన్నికవడం గమనార్హం. కాకినాడ, తూర్పు గోదావరి, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల నుంచి ముగ్గురు మంత్రులుగా ఎన్నికవడంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అయితే పార్టీలోని సీనియర్లు మాత్రం గుర్రుగా ఉన్నారు.

- డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్
- కేబినెట్‌లో దుర్గేష్, సుభాష్‌లకు చోటు
- ముగ్గురూ తొలిసారిగా ఎమ్మెల్యేలు
- సామాజికవర్గాల వారీగా కేటాయింపు
- మూడు జిల్లాలకు ముగ్గురు మంత్రులు
- శాఖల కేటాయింపుపై ఎదురుచూపులు
- సీనియర్లకు దక్కని మంత్రి పదవులు

నిడదవోలుకు.. తొలి మంత్రి


(రాజమహేంద్రవరం- ఆంధ్రజ్యోతి)

కందుల దుర్గేష్‌ను అదృష్టం వరించింది..చంద్రబాబు మంత్రి వర్గంలో జిల్లా నుంచి నిడదవోలు జనసేన ఎమ్మెల్యే కందుల దుర్గేష్ అవకాశం దక్కింది.జిల్లా నుంచి సీనియర్ నేతలు,కొత్తవారూ మంత్రి పదవులు ఆశించారు. కానీ కందుల దుర్గేష్ ఒక్కరికే జిల్లా నుంచి అవకాశం దక్కింది. తాత రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే, మూడు సార్లు మునిసిపల్ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన పోతుల వీరభద్రరావు వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. విద్యార్థి నాయకుడిగా జీవితం ఆరంభించిన దుర్గేష్ అంచలం చెలుగా ఎదిగారు. కాపు సామాజిక వర్గానికి చెందిన దుర్గేష్ అన్ని సామాజికవర్గాల్లో మంచి వాడిగా పేరుతెచ్చుకోవడం గమనార్హం. ఎన్నికల సంగ్రామంలో ఉండగా అయన సతీమణి అనారోగ్యంతో మృతి చెందారు.ఎన్నికల ప్రచారంలో ఉండగా ఆయన తల్లి కాలం చేశారు. ఆ కష్టాలను దిగమింగుకుని ప్రజలతో మమేకమై వారి మనసులు చూరగొన్నారు. జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా, రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడిగా ఉన్న ఆయన రాజమహేంద్రవరం రూరల్ నుంచి జనసేన టికెట్ ఆశించారు. అయితే టీడీపీ సీనియర్ నాయకుడు గోరంట్ల బుచ్చయ్య చౌదరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉండడంతో దుర్గేష్‌కు అవకాశం దక్క లేదు. దీంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ టీడీపీ అధినేత చంద్రబాబుతో సంప్రదించి నిడదవోలు నుంచి పోటీ చేయించారు. దుర్గేష్‌కు కొత్త నియోజకవర్గమైనా ఒంటరిగా వెళ్లి ఓటర్ల మనసు చూరగొని విజయం సాధించగలిగారు.అనుహ్యంగా ఎమ్మెల్యేగా విజయం సాధించడమే కాకుండా ఏకంగా ఇవాళ చంద్రబాబు కేబినెట్‌లో మంత్రి పదవి సాధించారు.జిల్లాలో ఏకైక మంత్రిగా తెర మీదకు వచ్చారు.ఆయనకు మంత్రి పదవి దక్కడంతో జిల్లా వ్యాప్తంగా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత ఎన్నికల్లో రూరల్ నుంచి పోటీ చేశారు.ఈసారి పొత్తుల వల్ల ఆయనను నిడదవోలు నుంచి పోటీ పెట్టగా, ఎమ్మెల్యేగా ఎన్నికడంతో పాటు మంత్రి కూడా అయ్యారు.

నిడదవోలుకు తొలి మంత్రి

నిడదవోలు నియోజకవర్గం 2009 ముందు జరిగిన పునర్విభజనలో ఏర్పడింది. అప్పటి వరకూ ప్రస్తుతం ఉన్న నిడదవోలు మండలం కొవ్వూరులో, ఉండ్రాజవరం మండలం తణుకు నియోజకవర్గం, పెరవలి మండలం పెనుగొండ నియోజకవర్గంలో ఉండేవి. ఈ మూడు మండలాలు కలిపి ఏర్పడిన నిడదవోలు నియోజకవర్గానికి తొలిసారిగా మంత్రి పదవి దక్కడం గమనార్హం.

పవర్ స్టార్



(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

ముఖ్యమంత్రి చంద్రబాబు కేబినేట్‌లో జిల్లాకు మరోసారి పెద్దపీట లభించింది.మంత్రివర్గ కూర్పులో ఐదేళ్ల తర్వాత మళ్లీ జిల్లాకు డిప్యూటీ సీఎం పదవి లభించింది. పిఠాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను డిప్యూటీ సీఎంగా పదవి వరించింది. ఈ మేరకు బుధవారం పవన్ డిప్యూటీ సీఎం హోదాలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన పవన్ మంత్రిగాను బాధ్యతలు స్వీకరించడంతో అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఆనందం మిన్నంటుతోంది.జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రాజకీయంగా ఈ ఎన్నికల్లో కాకినాడ జిల్లాపై పూర్తిస్థాయిలో దృష్టిసారించారు.తన వారాహి రాజకీయ యాత్రను జిల్లా నుంచే ప్రారంభించారు.2019 ఎన్నికల్లో భీమవరం,గాజువాక స్థానాల నుంచి పోటీచేసి ఓటమి పాలవడంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలిచి శాసనసభలో అడుగుపెట్టాలని పవన్ వ్యూహాత్మకంగా వ్యవహరించారు. సామాజికప రంగా,అభిమానులపరంగా అనువుగా ఉన్న పిఠాపురాన్ని ఎంచుకుని పోటీచేశారు.పవన్‌కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.72వేలకుపైగా మెజార్టీ ఇచ్చారు.దీంతో పవన్ తొలిసారిగా ఎమ్మెల్యే అ య్యారు. కూటమి విజయంలో కీలకపాత్ర పోషించడంతో జనసేనకు మంత్రి పదవులు లభించాయి. ఇప్పుడు అందరి దృష్టి పవన్‌పైనే నెలకొంది. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 14 అంశా ల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని పవన్ తన అజెండాలో ప్రకటించారు.ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం హోదాలో పవన్ తన పనితీరు ఎలా చూపిస్తారనేది ఆసక్తిగా మారింది.ప్రస్తుతం పవన్ చేతిలో మూడు సినిమాలు ఉన్నాయి.వీటిని పూర్తి చేసి కొత్తవి అంగీకరించకుండా జిల్లాపై పూర్తి స్థాయిలో దృష్టిపెడతారని చెబుతున్నారు.

ఆ రెండూ రెండో సారే..

పవన్ డిప్యూటీ సీఎం హోదాలో మంత్రి అయిన నేపథ్యంలో పిఠాపురం నియోజకవర్గానికి ఎన్నో ఏళ్ల తర్వాత మళ్లీ కీలకమైన గుర్తింపు వచ్చినట్లయింది. 1992లో కాంగ్రెస్ తరపున ఈ నియోజకవర్గం నుంచి కొప్పన మోహనరావు ఎమ్మెల్యేగా రెండోసారి నెగ్గి కోట్ల విజయభాస్కరరెడ్డి మంత్రి వర్గంలో అటవీశాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత మళ్లీ ఇన్నేళ్ల తర్వాత నియోజకవర్గానికి మంత్రి పదవి లభించింది. డిప్యూటీ సీఎం పదవి హోదా తొలిసారి నియోజకవర్గానికి లభించింది. మరో పక్క డిప్యూటీ సీఎం పదవి రెండోసారి జిల్లాకు లభించినట్లయింది. 2014లో ఏర్పడ్డ టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు మంత్రివర్గంలో పెద్దాపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన నిమ్మకాయల చినరాజప్పకు డిప్యూటీ సీఎం హోదాలో హోంమంత్రి అయ్యారు. ఐదేళ్ల తర్వాత ఇప్పుడు అదే టీడీపీ ప్రభుత్వంలో పవన్ రూపంలో జిల్లాకు డిప్యూటీ సీఎం పదవి వచ్చింది. మాజీ మంత్రులు యనమల,రాజప్ప, సీనియర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తదితరులు మంత్రి పదవికి అవకాశం ఉంటుందేమోనని భావించారు. కూటమి ప్రభుత్వంలో భాగంగా పదవులు ఇవ్వాల్సి రావడంతో టీడీపీకి వచ్చే మంత్రి పదవుల్లో కొంత కోత పడింది. జిల్లాలో టీడీపీ సీనియర్ ఎమ్మె ల్యేలకు మంత్రి పదవి దూరమైంది.పార్టీలో కొత్త రక్తాన్ని ఎక్కించాలనే విధా నంలో భాగంగా ఈ దఫా సీనియర్లకు ఛాన్స్‌లు దక్కలేదు.

నూతన అధ్యాయానికి నాంది

కందుల దుర్గేష్, మంత్రి



కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం లభించడం నా అదృష్టం. ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆయన బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది.ఆ దుర్మార్గ పాలనకు ప్రజలు అంతం పలికారు. నూతన అధ్యాయానికి నాంది పలికారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అనుభవం కలిగిన చంద్రబాబు యుక్తి, శక్తిమంతుడైన పవన్‌శక్తి, ప్రధాని మోదీ స్ఫూర్తితో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకుని వెళ్లవలసి ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాలనతో ముం దుకెళతామన్నారు. నిడదవోలు నియోజకవర్గాన్ని గత పాలకులు నిర్లక్ష్యం చేశారు. కొత్త జిల్లానూ, ఉమ్మడి జిల్లాలను కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేశా రు. మనకు పోలవరం పూర్తి కావడం అత్యవసరం. రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక సదుపాయాలు కూడా అవసరమని స్పష్టం చేశారు.

సుభాష్‌కు కలిసొచ్చిన అదృష్టం..



(అమలాపురం-ఆంధ్రజ్యోతి)

ఒక కార్యకర్త మంత్రి అయ్యారు.. అదృష్టం కలిసి వస్తే ఎవరూ అడ్డుకోలేరనే దానికి సుభాష్ సంపుటనే ఒక ఉదాహరణ. అమలాపురానికి చెందిన వాసంశెట్టి సుభాష్ మూడు నెలల కిందట మండపేటలో తెలుగుదేశం పార్టీలో చేరారు. రామచంద్రపురం స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి ఘన విజయం సాధించారు. ఎమ్మెల్యే ఎన్నికైన కొన్ని రోజుల్లోనే చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం లభించింది. సామాజికవర్గ సమీకరణల నేపథ్యంలో సుభాష్‌ను పదవి వరించింది. సుభాష్ వైసీపీలో ఒక సాధారణ కార్యకర్త వైసీపీ విధానాలు నచ్చకపోవడం.. నాటి మంత్రి పినిపే విశ్వరూప్‌తో పొసగకపోవడంతో పార్టీ దూరమయ్యారు. అనంతరం సుభాష్ తన రాజకీయ జీవితాన్ని కీలకంగా మలుపు తిప్పుకోగలిగారు. మండపేట ప్రచారానికి వచ్చిన చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిన సుభాష్ వెంటనే రామచంద్రపురం నుంచి బరిలో దిగారు. నియోజకవర్గం కొత్తదైనా రాజకీయ దిగ్గజాలు ఉన్న నియోజకవర్గంలో వ్యూహాత్మకంగా ముందుకు సాగుతూ టీడీపీ అభ్యర్థిగా ఘన విజయం సాధించారు. అనూహ్యంగా చంద్రబాబు మంత్రివర్గంలో కోనసీమ జిల్లా నుంచి స్థానం లభించిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. కోనసీమ జిల్లాలో ఇద్దరు కీలక ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో స్థానం లభిస్తుందని కొన్ని రోజులుగా ప్రచారం జరిగింది. కానీ సామాజికవర్గాల సమతూకంలో భాగంగా వారికి మంత్రి పదవులు రాలేదని తెలుస్తోంది. కూటమి గెలుపులో జనసేన కీలక పాత్ర పోషించింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో జనసేన కోటాలో రెండు మంత్రి పదవులు పవన్‌కల్యాణ్, కందుల దుర్గేష్‌లకు వెళ్లాయి. దీంతో వారి సామాజికవర్గం నుంచి టీడీపీలో ఉన్న ఇతరులకు అవకాశం ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో కోనసీమ జిల్లాలోని బలమైన సామాజిక వర్గంనుంచి పోటీ చేసి గెలిచిన సుభాష్‌కు అదృష్టం కలిసి వచ్చింది. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి గత ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన చెల్లుబోయిన వేణు వైసీపీ హయాంలోను, గతంలో ఇక్కడి నుంచి పోటీ చేసి గెలిచిన పిల్లి సుభాష్ చంద్రబోస్ సైతం కాంగ్రెస్ హయాంలోను, ఎమ్మెల్సీగా ఉంటూ వైసీపీ హయాంలోను మంత్రి పదవి పొందారు. వీరంతా ఒకటే సామాజికవర్గం కావడం గమనార్హం. ఇలా వరుసగా రామచంద్రపురం నుంచి ఎన్నికైన పిల్లి సుభాష్‌చంద్రబోస్, చెల్లుబోయిన వేణు, ఇప్పుడు కూటమినుంచి గెలిచిన వాసంశెట్టి సుభాష్‌కు మంత్రి పదవి దక్కిందని పలువురు భావిస్తున్నారు.

నేటి నుంచి బడి బాట



నేడు బడి గంట మోగనుంది. కొత్త విద్యా సంవత్సరం కావడంతో విద్యార్థులు కొత్త పుస్తకాలు, కొత్త దుస్తులు, కొత్త షూలతో ఉత్సాహంతో విద్యార్థులు తరగతి గదుల వైపు అడుగులు వేయనున్నారు. వైసీపీ ప్రభుత్వం దోపిడీ ఆలోచనలతో నేటికీ జిల్లాకు పూర్తి స్థాయిలో పుస్తకాల సరఫరా జరగలేదు. ఇక బ్యాగులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. జిల్లాకు ఇంత వరకు ఏకరూపు దుస్తులు చేరలేదు. బ్యాగులు లేవు. టైలు ఉంటే షూలు లేవు. ఇలా ఉంది పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో ఇప్పటి వరకు మండల కేంద్రాలకు చేరిన పుస్తకాలను పాఠశాలలకు చేర్చే పనులను మండల విద్యా శాఖ అధికారులు బుధవారం చేపట్టారు.

ఎన్నో సవాళ్లు..



అమలాపురం టౌన్, జూన్ 12: గత ప్రభుత్వం జగనన్న విద్యాకానుక పేరుతో పుస్తకాలు, బ్యాగుల వంటి వాటిని పంపిణీచేసి పాఠశాల స్థాయి నుంచి రాజకీయ ప్రచారానికి తెర లేపారు. పుస్తకాలు, బ్యాగులు, బెల్టులపై సైతం జగన్ బొమ్మను అప్పట్లో ముద్రించారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇవన్నీ ఆగిపోయాయి. ఎటువంటి బొమ్మలు లేకుండానే బెల్టులు, పుస్తకాలు సరఫరా చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించడంతో విద్యాకానుక పేరును స్టూటెంట్ కిట్‌గా మారుస్తూ పాఠశాల విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండడంతో ముందుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు. నోటు పుస్తకాలు అందించే విధంగా ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. స్టూడెంట్ కిట్‌లను ఉచితంగా కేవలం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే పరిమితం చేశామని డీఈవో కమలకుమారి తెలిపారు. రెండు సెమిస్టర్లుగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేస్తామని, పాఠ్య పుస్తకాలను తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో ముద్రించినట్లు చెప్పారు.

పుస్తకాలు తీసుకువెళ్లేది ఎలాగో..

జిల్లాలో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు నూరు శాతం పాఠ్య పుస్తకాలు సరఫరా జరిగినట్టు సమగ్ర శిక్షా ఏఎంవో బొరుసు వీవీ సుబ్రహ్మణ్యం తెలిపారు. 1 నుంచి 7 తరగతుల విద్యార్థులకు 90 శాతం మేర పాఠ్య పుస్తకాలు చేరాయని పాఠశాలలు ప్రారంభం కానుండడంతో పాఠ్య పుస్తకాలతో పాటు విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామని చెప్పారు. అయితే స్టూడెంట్ కిట్‌ల పంపిణీకి సంబంధించి ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక రోజును కేటాయించి ఉత్సవాలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. జిల్లాకు ఇంత వరకు బ్యాగులు, ఏకరూప దుస్తులు, డిక్షనరీలు చేరలేదన్నారు. అవన్నీ పూర్తి స్థాయిలో జిల్లాకు చేరిన తర్వాతే ఉత్సవాలు జరిగే అవకాశం ఉందన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో నిబంధనలేవి?

జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలన్నీ గుర్తింపు పొందినట్టు డీఈవో కమలకుమారి తెలిపారు. అయితే కొన్ని పాఠశాలలకు ఇంత వరకు గుర్తింపు లేదని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలే చెబుతున్నాయి. గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించే పనిని మండల విద్యాశాఖ అధికారులకు అప్పగించారు. ప్రైవేటు పాఠశాలల నిర్వహణకు ప్రభుత్వ గుర్తింపు తప్పనిసరిగా ఉండాలి. ప్రైవేటు పాఠశాలల ప్రాంగణాల్లో ఏవిధమైన పుస్తకాలను విక్రయించడానికి వీలు లేదని అధికారులు చెబుతున్నా యథేచ్ఛగా పుస్తకాలు విక్రయిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఇక ప్రైవేటు పాఠశాలల్లో రూ.10 విలువైన పుస్తకాన్ని సైతం రూ.50 నుంచి రూ.100 వరకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేటు పాఠశాలల వద్ద ఐఐటీ, ఒలింపియాడ్, కాన్సెప్ట్, ఈ-టెక్నో వంటి పేర్లతో పాఠశాలల పేర్లు రాయడం, ప్రచారం చేయడం వంటి వాటిని నిషేధిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా యథేచ్ఛగా యాజమాన్యాలు ప్రచారాలు కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్ణయించిన ఫీజులు మాత్రమే వసూలు చేయాలి. తరగతుల వారీగా ఎంత ఫీజు వసూలు చేస్తున్నారనేది బహిరంగ పరుస్తూ నోటీసు బోర్డులో ఉంచాలి. కానీ ఏ ఒక్క ప్రైవేటు పాఠశాల ఈ నిబంధనను పాటించడం లేదు. ఇక పలు ప్రైవేటు పాఠశాలల్లో ఆటస్థలం మాట దేవుడెరుగు కనీస అర్హత గల ఉపాధ్యాయులు ఉండడం లేదు.

అమలాపురంలో బాబు ప్రమాణ స్వీకార సంబరాలు



అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో వేడుకలు



సేవా కార్యక్రమాలతో గుర్తింపు

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూన్ 12 : సేవా కార్యక్రమాలతో సుభాష్ కోనసీమ ప్రాంతంలో గుర్తింపు దక్కించుకున్నారు. కరోనా సమయంలో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి భోజనాలు, మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా కార్తీకమాసంలో వేలాది మందితో నిర్వహించే కార్తీక వన సమారాధన సామాజికవర్గంలో సుభాష్‌కు పట్టు పెంచింది. సుభాష్ ప్రాణ స్నేహితుడు గంధం పల్లంరాజు సూచనలతో టీడీపీ వైపు అడుగులు వేశారు. జనసేన అధినేత పవన్ దృష్టిని ఆకర్షించడం సుభాష్‌కు అదనపు బలమైంది.

రామచంద్రపురం నియోజకవర్గానికి మళ్లీ మంత్రి యోగం

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూన్ 12: రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్‌ను మంత్రి పదవి వరించింది. రామచంద్రపురం నియోజకవర్గానికి మళ్లీ మంత్రియోగం దక్కింది. నియోజకవర్గానికి 6వ సారి మంత్రి పదవి దక్కింది. తెలుగుదేశం ప్రభుత్వం నుంచి తొలిసారి మంత్రి పదవి చేపట్టారు వాసంశెట్టి సుభాష్. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి తొలిసారిగా 2005లో స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన పిల్లి సుభాష్ చంద్రబోస్ తొలి మంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కేబినెట్‌లో సాంఘిక సంక్షేమ శాఖ బాధ్యతలు చేపట్టారు. అనంతరం 2009లో కాంగ్రెస్ ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా రెండోసారి పిల్లి సుభాష్ చంద్రబోస్ పదవీ బాధ్యతలు నిర్వహించారు. వైఎస్ మరణం తరువాత కొణిజేటి రోశయ్య మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా బోస్ కొనసాగారు. 2019లో వైఎస్ జగన్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి బోస్ జూన్ 2020 వరకు కొనసాగారు. అనంతరం మంత్రివర్గ విస్తరణలో జూన్ 2020లో చెల్లుబోయిన శ్రీనివాసవేణుగోపాలకృష్ణ బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి తదుపరి సమాచార, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రిగా కూడా పనిచేశారు. నియోజకవర్గం నుంచి మంత్రి పదవి చేపట్టిన మూడో ఎమ్మెల్యేగా వాసంశెట్టి సుభాష్ ఉన్నారు. తెలుగుదేశం నుండి తొలిసారి: 1983, 1985, 1994, 1999, 2014లలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటికీ నియోజకవర్గం నుంచి ఎవరికీ మంత్రి పదవులు వరించలేదు. ప్రస్తుతం ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రికార్డుస్థాయి మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన వాసంశెట్టి సుభాష్‌కు మంత్రి పదవి దక్కింది. నియోజకవర్గంలో తెలుగుదేశం నుంచి తొలిమంత్రి పదవి చేపట్టిన ఎమ్మెల్యేగా సుభాష్ నిలిచారు.



బందారులంకలో టీడీపీ నేతల సంబరాలు

4 కలిసొచ్చిందా..?

మంత్రి వాసంశెట్టి సుభాష్ అదృష్టసంఖ్య 4. ఆయన వాహనం నెంబరు కూడా 4. సుభాష్ మండపేటలో జనవరిలో జరిగిన రా కదలిరా సభలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరారు. మార్చి 14న టీడీపీ అభ్యర్థిగా ఎంపికయ్యారు. కానీ సుభాష్‌కు మార్చి 13నే సమాచారం అందింది. అనంతరం ఏప్రిల్ 22న నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల్లో బ్యాలెట్ సంఖ్య 4 వచ్చింది. ఎన్నికలు మే 13న జరిగాయి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడ్డాయి. ప్రభుత్వం జారీ చేసిన మంత్రివర్గం ఎంపిక జాబితాలో సుభాష్ సీరియల్ నెంబరు 22 దీంతో అదృష్టసంఖ్య నాలుగు కలసి వచ్చిందని అభిమానులు చెబుతున్నారు.

● ద్రాక్షారామ



వేగుళ్ల అభినందనలు

రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాసంశెట్టి సుభాష్‌ను విజయవాడలో బుధవారం మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

● మండపేట



సభా వేదిక వద్ద కోలాహలం





వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..

ప్రభంజనమై మేమూ..

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

బస్సెక్కిన అభిమానం









చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

కల్యాణోత్సవాలకు ముస్తాబవుతున్న అప్పనపల్లి

- 17న స్వామివారి తిరుకల్యాణం

మామిడికుదురు, జూన్ 12: వైనతేయ గోదావరి తీరంలో ఉన్న బాలతిరుపతిగా వర్ధిల్లుతున్న అప్పనపల్లి శ్రీబాలబాలాజీ స్వామివారి కల్యాణోత్సవాలకు అప్పనపల్లి ముస్తాబవుతోంది. కల్యాణోత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని వివిధ రకాల రంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. కల్యాణోత్సవాలు ఈ నెల 16వ తేదీ ఆదివారం నుంచి 20న గురువారం వరకు ఐదు రోజుల పాటు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి గ్రంధి మాధవి తెలిపారు. స్వామివారి తిరు కల్యాణాన్ని జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి శుభ ముహూర్తంలో ఈనెల 17వ తేదీ సోమవారం రాత్రి 8.59 గంటలకు నిర్వహించనున్నట్టు తెలిపారు. జ్యేష్ఠశుద్ధ దశమి 16న ఆదివారం ఉదయం సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలకు శ్రీకారం చుడతామని, ఆదేరోజు సాయంత్రం విశ్వక్సేన ఆరాధనతో కల్యాణోత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని తెలిపారు. ఈ కల్యాణోత్సవాల్లో భాగంగా ప్రతీరోజు ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, సహస్ర నామార్చనలు ఏర్పాటు చేశామని, 18న మంగళవారం సాయంత్రం 4 గంటలకు వేద పండితుల సదస్సులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. స్వామివారికి చక్రస్నానం 19న బుధవారం ఉదయం 10 గంటలకు, 20న గురువారం ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం, రుత్విక్ సన్మానంతో స్వామివారి ఉత్సవాలు పరిపూర్ణమవుతాయని తెలిపారు. కల్యాణోత్సవం జరిగే ఐదురోజులు వివిధ రకాల సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కల్యాణోత్సవాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఏసీ కోరారు.

పద్మ అవార్డ్సు కోసం దరఖాస్తుల ఆహ్వానం

సర్పవరం జంక్షన్, జూన్ 12 : వివిధ రంగాల్లో అత్యున్నత ప్రతిభ కనబరచిన వ్యక్తులకు కేంద్ర ప్రభుత్వం అందించే పద్మ అవార్డ్సు-2025 కోసం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెట్రాజ్ సీఈవో ఏవీఎస్ఎన్ మూర్తి ఓ ప్రకటనలో కోరారు. సాహిత్యం, విద్య, క్రీడలు, వైద్యరంగం, సామాజిక సేవ లు, సైన్స్ ఇంజనీరింగ్, ప్రజావ్యవహారాలు, పౌరసేవలు, వృత్తి, పరిశ్రమ వంటి రంగాల్లో అత్యున్నతమైన ప్రతిభ కనబరచిన వారికి పద్మ అవార్డు అందించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. ఆన్‌లైన్ ద్వారా రాష్ట్రీయ పురస్కార్ పోర్టల్ htpps://awards.gov.in వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకుని దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తిచేసిన దరఖాస్తుతో పాటూ సంబంధిత ధ్రువీకరణ రెండు సెట్ల పత్రాలను కాకినాడరూరల్ రమణయ్యపేట జిల్లా యువజన సర్వీసుల శాఖ (సెట్రాజ్)లో ఈనెల 20వ తేదీలోపు అందజేయాలని కోరారు. వివరాల కోసం 9849913065, 8919135344 సంప్రదించాలని సూచించారు.

కూటమి ప్రభుత్వంతో మహిళలకు రక్షణ

- కుమార్తె వైద్యం కోసం సీఎం చంద్రబాబును కలుస్తా: ఆరుద్ర



సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకార ప్రాంగణంలో ఆరుద్ర

సర్పవరం జంక్షన్, జూన్ 12: సీఎం జగన్ పాలనలో మహిళలకు రక్షణ, భద్రత లేకుండాపోయింది. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మహిళలకు అన్ని విధాలుగా భరోసా కలుగుతుంది. నా కుమార్తె సాయిలక్ష్మి చంద్ర వెన్నెముక అనారోగ్యంతో బాధపడుతోంది. సర్జరీ కోసం కోట్లు రూపాయలు అవసరం అవుతాయి. సొంత ఆస్తి విక్రయించి ఆపరేషన్ చేయిద్దామంటే వైసీపీ నాయకులు అడుగడుగునా అవరోధాలు కల్పించి ఆస్తి విక్రయించుకోలేని స్థితిలో కోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది. న్యాయం కోసం పోరాడితే ప్రభుత్వ పెద్దలు నా కుమార్తెను నన్ను పిచ్చాసుపత్రికి తరలించి మానసికంగా వేధింపులకు గురి చేశారు. అధికారులు, పోలీసుల వేధింపులు తట్టుకోలేక కాకినాడరూరల్ రాయుడుపాలెంలో సొంతిల్లు విడిచిపెట్టి వేరే రాష్ట్రంలో వారణాసిలో ఇప్పటివరకు తలదాచుకున్నా. వైసీపీ ప్రభుత్వ హయాంలో తన కుటుంబంపై వేధింపులు తప్పించి, తనకు నయాపైసా ఆర్థిక సహకారం అందలేదని, కేటీసీ విద్యాసంస్థల ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి ఆర్థిక సహకారం అందించారన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో వైసీపీ పార్టీ ఓడిపోయి, ప్రజాశీస్సులతో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానం రావడంతో బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి కుమార్తెతో సహా వచ్చినట్లు రాజులపూడి ఆరుద్ర తెలిపింది. సీఎంతోపాటూ మంత్రి లోకేష్‌ని వ్యక్తిగతంగా కలుసుకుని సీఎంగా బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలిపానన్నారు. తన కుమార్తె ఆరోగ్యం కోసం వైద్య సహాయం, ఆస్తుల విక్రయంపై అడ్డంకులు సృష్టిస్తున్న మాజీ మంత్రి వద్ద పనిచేసిన కానిస్టేబుల్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరతా నన్నారు. నా కుమార్తెకు చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్‌లు న్యాయం చేస్తారనే నమ్మకం ఉందన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ఏలేశ్వరం, జూన్ 12: కాకినాడజిల్లా ఏలేశ్వరంలో అక్రమంగా నిల్వచేసిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. గొల్లలమెట్ట వీధిలో ఒక ఇంట్లో అక్రమంగా కొనుగోలుచేసి నిల్వ ఉంచిన బియ్యాన్ని ముందస్తు సమాచారంతో రాజమహేంద్రవరం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. ఆ ఇంట్లో 53 బస్తాల్లో ఉన్న సుమారు 2650 కిలోల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ ఉంచిన ఊటా మణీంద్రపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడిలో అధికారులు గంధం రవి, రెవెన్యూ అధికారులు కె. సత్యారావు, చిన్నారి పాల్గొన్నారు.



పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్న అధికారులు



వేంకటేశ్వరస్వామి దేవస్థానం సమీపంలో రోడ్డుపై దగ్ధమవుతున్న మోటారు సైకిల్

ద్విచక్ర వాహనం దగ్ధం

అమలాపురం టౌన్, జూన్ 12: స్థానిక మహిపాలవీధిలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా జాతీయ రహదారిపై వెళుతున్న ద్విచక్ర వాహనం బుధవారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతైంది. యువకులు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పొగలు రావడంతో అప్రమత్తమై మోటారు సైకిల్‌ను నిలుపుదల చేసి స్టాండ్ వేశారు. అప్పటికే మంటలు ఒక్కసారిగా చెలరేగి ఆ వాహనం పూర్తిగా కాలిపోయింది. అయితే ఆ వాహనం ఎవరిదో తెలియలేదు. మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవాల్లో భాగంగా సైలెన్సర్లు తీసి మోటారు సైకిళ్లు నడుపుతున్న రెండింటిని పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అదేవిధంగా నంబరు ప్లేటు లేని కారుని కూడా సీజ్ చేసినట్టు పట్టణ పోలీసులు తెలిపారు.

‘ఉత్తమ సాహిత్యంతో సంస్కారవంతమైన సమాజం’



డాక్టర్ యనమదల మురళీకృష్ణను సత్కరిస్తున్న నిర్వాహకులు

కార్పొరేషన్(కాకినాడ), జూన్ 12: మానవ విలువలను ప్రబోధించే మంచి సాహిత్యంతో సమాజాన్ని సంస్కరించవచ్చని ప్రముఖ సాహితీవేత్త కట్టమంచి బాలకృష్ణారెడ్డి అన్నారు. చిత్తూరు నగరంలోని రాజమహల్‌లో బుధవారం జరిగిన కుప్పం రెడ్డమ్మ సాహిత్య అవార్డుల ప్రదానం కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. చిత్తూరుకు చెందిన ప్రముఖ వైద్యురాలు కె.రామలక్ష్మి తన తల్లి స్మృతికి నివాళిగా తెలుగు రాష్ట్రాల్లో వివిధ సాహిత్య ప్రక్రియల్లో ప్రతిభ చూపిన రచయితలు, కవులకు 31ఏళ్లుగా సాహితీ అవార్డులు ఇస్తున్నారు. 2024 సంవత్సరానికి కాకినాడకు చెందిన డాక్టర్ యనమదల మురళీకృష్ణ సహా మరికొందరికి అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన్ను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కె.రోజాప్రియ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి.నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

గోదావరిలో తేలిన ఈవోపీఆర్డీ మృతదేహం

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): కృష్ణా జిల్లాలో అదృశ్యమైన ఓ ప్రభుత్వాధికారి రాజమహేంద్రవరంలోని గోదావరిలో శవమై తేలారు. సీఐ వుల్లారావు, మృతుడి సోదరుడు వరప్రసాద్ తెలిపిన వివ రాల ప్రకారం.. పిండాల రేవులో ఓ శవం గోదావరిలో కొట్టుకువచ్చిందని వీఆర్వో ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. దీనిపై వేగంగా దర్యాప్తు చేయడంతో ఉయ్యూరు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైందని తెలిసింది. తోట్లవల్లూరుకు చెందిన సుంకర వెంకటరమణారావు(61) ఈవోపీఆర్డీగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఆయన తల్లి బందరులో ఉం టున్నారు. అప్పుడప్పుడు అక్కడికి వెళ్తారు. ఆ క్రమంలో తల్లి దగ్గరకు వెళ్తున్నానని సోమవారం పిల్లలకు మెస్సేజ్ పెట్టారు. మరుసటి రోజు రాకపోవడం, ఫోన్ పనిచేయకపోవడంతో భార్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. రమణారావుకు ఇద్దరు అమ్మాయిలు ఉన్నారు. పెద్ద అమ్మాయి భర్త కొవిడ్ సెకండ్ వేవ్‌లో చనిపోయారు. ఆ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారని వరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతికి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

యువతి అనుమానాస్పద మృతి

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): యువతి అనుమానాస్పద మృతిపై ప్రకాశంనగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలవరం మండలం తోటగొందికి చెందిన మిడియం రాజ్యలక్ష్మి(21) రంపచోడవరం సమీపంలో ఉన్న తన స్నేహితురాలి పెళ్లికి ఈనెల 5న వెళ్లింది. పదో తేదీ(సోమవారం) ఉదయం తల్లికి ఫోన్‌చేసి రాజమండ్రి ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్నానని చెప్పింది. బావను పంపిస్తానని, అక్కడే ఉండాలని తల్లి చెప్పారు. ఆయన వెళ్లేసరికి రాజ్యలక్ష్మి వాంతులు చేసుకుంటోంది. బావ ప్రశ్నించగా పురుగుల మందు తాగానని చెప్పిందని ఫిర్యాదులో తల్లి వీరలక్ష్మి పేర్కొన్నారు.రాజ్యలక్ష్మిని ప్రభుత్వాస్పత్రికి తరలించగాచికిత్సపొందుతూ బుధవారం మరణించింది.

నివాస ప్రాంతాల మధ్య సెల్‌టవర్ నిర్మించవద్దు

అంబాజీపేట, జూన్ 12: వాకలగరువు చెరువుగట్టు ప్రాంతంలో నివాస ప్రాంతాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దని స్థానికులు ఆందోళన చేపట్టారు. టవర్ నిర్మాణం మొదలుపెట్టే సమయంలో స్థానికులు అడ్డుకుని సెల్ టవర్ నిర్మాణంతో స్థానిక ఉన్న ప్రజలు రేడియేషన్‌తో ఇబ్బందులు పడతారని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులకు వినతిపత్రాన్ని అందించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
VEHICLE FOR SALE
» AP-35-V-9729 Ashok Leyland 3116 IL 8 X 12 Model 2011 వాహనము ది. 17-6-2024 న ఉదయం 10.30 ని.లకు అమ్మబడును. వివరములకు అరుణా ఫైనాన్స్ లిమిటెడ్. సెల్ 99639 97127, 88851 22388
AJB-283

4 Lines CLASSIFIED Rs. 230/- Only

నిత్యాన్నదాన పథకానికి రూ.1,05,651 విరాళం

మామిడికుదురు, జూన్ 12: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి నిత్యాన్నదాన పథకానికి బుధవారం పశ్చిమ గోదావరి జిల్లా తణుకు గ్రామానికి చెందిన బుద్దాల వెంకటేశ్వరరావు-సత్యవాణి దంపతులు రూ.1,05,651 విరాళం అందించారు. భక్త దంపతులకు స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని సహాయ కమిషనర్ జి.మాధవి అందించి అభినందించారు. కార్యక్రమంలో బొక్కా సత్యంమూర్తి, బొంతు దుర్గాప్రసాద్, ఆలయ అర్చకుడు గొడవర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ యాత్రికులపై తీవ్రవాదుల దాడి అమానుషం

అమలాపురం టౌన్, జూన్ 12: జమ్ముకశ్మీర్‌లో వైష్ణోమాత ఆలయానికి వెళుతున్న హిందూ యాత్రికులపై తీవ్రవాదులు జరిపిన దాడిని నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో నిరసన తెలిపారు. రెండు నిమిషాలు మౌనం పాటించి కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భజరంగ్‌దళ్ రాష్ట్ర సహ ప్రముఖ్ శిరంగు నాయుడు, నగర ప్రముఖ్ ఊటుకూరి సాంబయ్య, గోళ్ల వీరబాబు, భీమనాథం రవికృష్ణ, కర్రి పార్థసారథి, యక్కల బ్రమేష్, దొంగ రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, రంగబాబు పాల్గొన్నారు.



గడియార స్తంభం సెంటర్‌లో నిరసన తెలుపుతున్న భజరంగ్‌దళ్ నాయకులు

వ్యక్తి అనుమానాస్పద మృతి

రాజమహేంద్రవరం, జూన్ 12(ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి అనుమానాస్పద మృతిపై బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఉమర్ తెలిపిన వివరాల ప్రకారం.. కరప మండలం కూరాడకు చెందిన శ్రీరామచంద్రమూర్తికి రాజమహేంద్రవరానికి చెందిన వరలక్ష్మితో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. ప్రస్తుతం స్పిన్నింగ్ మిల్ కాలనీలో నివాసం ఉంటున్నారు. శ్రీరామ్‌లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. ఓ కార్ల షోరూంలో పనిచేస్తుండగా ఏడాది క్రితం శాటిలైట్ సిటీకి చెందిన దేవితో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. ఈ క్రమంలో శ్రీరామ్ ఆమె వద్దనే ఎక్కువగా ఉంటున్నాడు. గత బుధవారం ఓ పాన్‌షాప్ నుంచి వరలక్ష్మికి ఫోన్ చేసి రమ్మన్నాడు. ఆమె వెళ్లగా అతడు గాయాలతో ఉన్నాడు. దీంతో ఆస్పత్రిలో చికిత్స చేయించి ఇంటికి తీసుకెళ్లింది. ఆదివారం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో దేవి ఇంటికే వెళ్లి ఉంటాడని వరలక్ష్మి భావించారు. అయితే టీడీసీ సెంటర్ సమీపంలోని రోడ్డుపై శ్రీరామ్ విగతజీవిగా పడి ఉన్నాడనే సమాచారంతో వరలక్ష్మి అక్కడికి చేరుకుంది. ఆమె ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ పేర్కొన్నారు.

విజయోత్సవ ర్యాలీలో ఘర్షణ

రావులపాలెం, జూలై12: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో కూటమి శ్రేణులు విజయోత్సవ ర్యాలీలతో పాటు సంబరాలు జరుపుకున్నారు. కేతరాజుపల్లిలో సంబరాలు జరుపుకుంటున్న తరుణంలో పలువురు వైసీపీ శ్రేణులు మాజీ సర్పంచ్ కాసా చాముండేశ్వరిపై దాడి చేయగా గాయాలపాలైనట్టు ఆమె భర్త, మాజీ సర్పంచ్ కాసా విజయసాగర్ తెలిపారు. గాయపడ్డ ఆమెను కొత్తపేట ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. అక్కడ పోలీసులు వివరాలు నమోదు చేశారు.

- గ్రామాల్లో కేకులు కట్‌చేసి సంబరాలు
- భారీ స్ర్కీన్స్‌పై బాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

బాబు ప్రమాణ స్వీకారం.. కూటమి సంబరాలు







ఆలమూరులో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం, అమలాపురం: బండారులంకలో టీడీపీ పతాకాన్ని ఆవిష్కరించిన శంకరమూర్తి, ఆత్రేయపురం: కట్టుంగలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు, ద్రాక్షారామ: మంత్రి సుభాష్‌కు అభినందనలు, అయినవిల్లి: ముక్తేశ్వరం సెంటర్‌లో కూటమి నాయకుల సంబరాలు

అమలాపురం టౌన్/రూరల్, జూన్ 12: రాష్ట్రంలో కొత్తగా కొలువుదీరిన కూటమి మంత్రివర్గ ప్రమాణ స్వీకార వేడుకలను వాడవాడలా బుధవారం ఘనంగా నిర్వహించారు. అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో భారీ స్ర్కీన్లు ఏర్పాటు చేశారు. మంత్రివర్గంలో భాగంగా చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లతో పాటు లోకేశ్, వాసంశెట్టి సుభాష్ ప్రమాణ స్వీకారం చేయగా ఆ సమయాల్లో కూటమి శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశాయి. గడియార స్తంభం సెంటర్‌లో బాణసంచా కాల్చారు. భారీ కేక్‌లు కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తిక్కిరెడ్డి నేతాజీ, నల్లా స్వామి, భాస్కర్ల రామకృష్ణ, పిండి రాజా, బోనం సత్యవరప్రసాద్, దంగేటి విజయగౌరి, వెలిగట్ల రామలక్ష్మణరావు, వలవల శివరావు, నల్లా మల్లిబాబు, కొప్పుల బాబి, ఆశెట్టి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు. శ్రీరామ్‌నగర్‌లో వాసంశెట్టి సుభాష్ ఇంటి సమీపంలోని రామాలయం వద్ద భారీ స్ర్కీన్ ఏర్పాటుచేసి వందలాది మంది అభిమానులు తిలకించారు. ప్రమాణ స్వీకారం అనంతరం బాణసంచా కాల్చారు. బైపాస్ రోడ్డులో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జంగా అబ్బాయివెంకన్న, పలివెల శ్రీనివాస్, దంగేటి శ్రీనివాస్, సుభాష్ యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కూటమి నాయకులు బండారులంకలో సంబరాలు నిర్వహించారు. స్థానిక శివాలయం వద్ద టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిచ్చిక శ్యామ్ ఆధ్వర్యంలో టీడీపీ స్థూపాన్ని ఆవిష్కరించి మాజీ జడ్పీటీసీ చింతా శంకరమూర్తి పతాకాన్ని ఆవిష్కరించారు. పలు వీధుల్లో కేక్‌లు కట్ చేశారు. గ్రామస్తులకు స్వీట్లు పంచుతూ సైకిళ్లపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పెనుమాల సునీత, చింతపట్ల గంగాసత్యనారాయణ, మాడా మాధవి, బళ్ల వీర్రాజు, అంబేడ్కర్, మాపూరి శివ, బళ్ల వెంకటేశ్వరరావు, యినుమర్తి సతీష్, బీరక శివయ్య తదితరులు పాల్గొన్నారు. అమలాపురం మండల పరిషత్ కార్యాలయంలో భారీ స్ర్కీన్ ఏర్పాటుచేసి చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని తిలకించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లింగోలు పండు, మోటూరి వెంకటేశ్వరరావు-కనకదుర్గ, పనసా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మామిడికుదురు: స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన డిజిటల్ స్ర్కీన్‌పై సీఎంచంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని బుధవారం అధిక సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. మహిళా సమాఖ్య సభ్యులు, ప్రజలు కూడా ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు.

మలికిపురం: చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. ప్రతీ గ్రామంలోను కేక్‌లు కట్‌చేసి మిఠాయిలు పంచారు. మండల పరిషత్ ఆధ్వర్యంలో లక్కవరం ఎంజీ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్లపై చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎంపీపీ ఎంవీ సత్యవాణి, టీడీపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, మాజీ జడ్పీటీసీ మంగెన రాధాకృష్ణ, ఎంపీడీవో మంగాదేవి వీక్షించారు. అనంతరం కేక్ కట్ చేశారు. తూర్పుపాలెంలో అడబాల సాయిబాబు, అడబాల హరినాథరావు, సత్తిబాబు, చంటి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వెయ్యి మందికి భోజనాలు పెట్టారు. మోరిలో జనసేన, టీడీపీ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచారు.

రామచంద్రపురం(ద్రాక్షారామ): రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్‌కు మంత్రివర్గంలో స్థానం దక్కడంతో నియోజకవర్గంలో బుధవారం సంబరాలు జరిపారు. రామచంద్రపురం మెయిన్ రోడ్డులో బాణసంచా కాల్చారు. సుధీర్, కాటే సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కార్యకర్తలు కేక్ కట్ చేశారు. తారకసాయి ట్రావెల్స్ వద్ద టీడీపీ పట్టణ అధ్యక్షుడు కడియాల రాఘవన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి ఆనందోత్సవాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కట్టా నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలరు వైట్ల ప్రకాశరావు, జీవీకే చౌదరి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. సుభాష్‌కు మంత్రిపదవిపై బీజేపీ నాయకులు ఇళ్ల వెంకటేశ్వరరావు, పలివెల రాజు హర్షం ప్రకటించారు.

మంత్రి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు

విజయవాడలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వాసంశెట్టి సుభాష్‌కు మాజీ ఎంపీటీసీ సభ్యుడు విత్తనాల వెంకటరమణ, మాజీ సర్పంచ్, టీడీపీ నాయకులు టేకుమూడి సత్యనారాయణ, మాజీ కౌన్సిలరు దంగేటి గౌరీశంకర్, పితాని సుబ్రహ్మణ్యం, పలివెల నాగరాజు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అయినవిల్లి: సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కూటమి సభ్యులు మండలంలో వాడవాడలా సంబరాలు జరుపుకున్నారు. పెద్దఎత్తున బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. గ్రామాల్లో మంత్రుల ప్రమాణ స్వీకారం సందర్భంగా స్ర్కీన్లు ఏర్పాటుచేసి పండుగ వాతావరణం తీసుకువచ్చారు. ముక్తేశ్వరంలో వాసంశెట్టి సుభాష్‌కు మంత్రి పదవి రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ వేడుకలు నిర్వహించారు. చంద్రబాబు, పవన్‌కలల్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఆయాకార్యక్రమాల్లో నాయకులు కముజు రాంప్రసాద్, మద్దా ఫణి, గుత్తుల బాబి, దంగేటి వెంకటరమణ, దూనబోయిన శ్రీను, కాండ్రేగుల నాగరాజు పాల్గొన్నారు.

పి.గన్నవరం: చంద్రబాబు ప్రమాణస్వీకార కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాలు నుంచి అధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు తరలివెళ్లారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు మాట్లాడుతూ నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేష కృషిచేస్తుందన్నారు. అనంతరం స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన కేశరపల్లి బయలుదేరి వెళ్లారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎంపీడీవో సిహెచ్ త్రిశూలపాణి డిజిటల్ స్ర్కీన్ ఏర్పాటుచేశారు. కేశరపల్లి వెళ్లిన వారిలో సంసాని పెద్దిరాజు, తోలేటి సత్తిబాబు, ఆరుమిల్లి లాల్‌బాబు, యాండ్ర శ్రీనివాసరావు, ఆరుమిల్లి రాంబాబు, శేరు శ్రీనుబాబు, అయ్యగారి సూరిబాబు, లంకే చిరంజీవీ, గనిశెట్టి ఈశ్వర్, గుడాల సంపదరావు, లంకే భీమరాజు, వేమన రామకృష్ణ, చీకట్ల రామకృష్ణ, పిల్లి స్వామి, వేమన గంగాధర్ ఉన్నారు. సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబటి భూలక్ష్మి పాల్గొని ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కాట్రేనికోన: మంత్రివర్గంలో వాసంశెట్టి సుభాష్‌కు చంద్రబాబు స్థానం కల్పించడంపై శెట్టిబలిజ సామాజిక వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. కాట్రేనికోన గేట్‌సెంటర్‌లో బుధవారం కేక్‌కట్ చేసి బాణసంచాకాల్చారు. వాసంశెట్టి రాజేశ్వరరావు, విత్తనాల బుజ్జి, సుందరయ్య, కొప్పిశెట్టి మహేష్, కె.జ్ఞానసందీప్, వాసంశెట్టి మధుపాల్గొన్నారు. బలుసుతిప్పలో చంద్రబాబు ప్రమాణస్వీకారోత్సవ సందర్భంగా సంగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తిరుమాని వీరబాబు(బొంబాయి), సంగాని ధనలక్ష్మి, ఓలేటి శ్రీను, తిరుమాని శ్రీను, పెమ్మాడి శ్రీను పాల్గొన్నారు.

రావులపాలెం: ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాల్గవసారి ప్రమాణ స్వీకారంచేసిన సందర్భంగా కూటమి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఊబలంకలోని శెట్టిబలిజనగర్‌లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. శెట్టిబలిజ యూత్ అధ్యక్షుడు జి.రామకృష్ణ ఆధ్వర్యంలో అత్యధిక మెజార్టీతో బండారు సత్యానందరావు విజయం సాధించడంతో పాటు తొలిసారి ఎమ్మెల్యే విజేతగా నిలిచిన వాసంశెట్టి సుభాష్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, మల్లిడి చిట్టిరెడ్డి, గుత్తుల కృష్ణమూర్తి, కాసురెడ్డి, మెర్లపాలెం సర్పంచ్ మెర్ల రాము, కొక్కిరిగడ్డ అబ్బులు, బండి రాజు, చింతా శ్రీరామరెడ్డి, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: సీఎం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ సందర్భంగా బుధవారం తెలుగుదేశం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. జూలై నెల నుంచి సామాజిక పెన్షన్ల పెంపు, జూలైలో రూ.1వేలు అదనంగా ఇవ్వనుండటంతో నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. మెగా డీఎస్సీ అమలుపై నిరుద్యోగ యువత ఆనందం వ్యక్తం చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అడబాల సత్యనారాయణ, మద్దింశెట్టి సీతారామస్వామి, మారిశెట్టి రామకృష్ణారావు, చప్పిడి వెంకటేశ్వరరావు(కిరణ్), పిల్లా బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరం: సీఎంగా చంద్రబాబు, మంత్రులుగా పవన్ కల్యాణ్, వాసంశెట్టి సుభాష్ ప్రమాణస్వీకారం చేయడంతో కూటమి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. శివలలో టీడీపీ రైతునాయకుడు బలుసు శివప్రసాద్ ఆధ్వర్యంలో చంద్రబాబు, సుభాష్, ఎన్టీఆర్, పవన్‌కల్యాణ్, మోదీ ఉన్న చిత్రపటానికి పాలాభిషేకంచేశారు. అముజూరులో పార్టీ మండల అధ్యక్షుడు మరివాడ చిన్నికృష్ణ ఆధ్వర్యంలో, యండగండిలో పెంకే రామకృష్ణ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.







కె.గంగవరం: శివలలో చంద్రబాబు, కూటమినేతలకు టీడీపీ నాయకులు పాలాభిషేకం, కపిలేశ్వరపురం: కేక్‌కట్ చేస్తున్న టీడీపీ, జనసేన నాయకులు, కాట్రేనికోన గేట్‌సెంటర్‌లో శెట్టిబలిజ వర్గీయుల సంబరాలు, రాయవరం: ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నేతల సంబరాలు, రాజోలు: టీడీపీ నాయకురాలు గేదెల వరలక్ష్మికి కేక్ తినిపిస్తున్న ఉప సర్పంచ్ పామర్తి రమణ

రాయవరం: సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బుధవారం మండలంలో వివిధ గ్రామాల్లో కూటమి నేతలు సంబరాలు జరుపుకున్నారు. రాయవరంలో టీడీపీ నాయకుడు వుండవిల్లి రాంబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని పూలతో అలంకరించారు. ఎమ్మెల్యే వేగుళ్ల సోదరుడు కుమారుడు వేగుళ్ల అజయ్‌బాబు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో ఎల్‌ఈడీ స్ర్కీన్ ఏర్పాటుచేసి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. బాణసంచాకాల్చి సంబరాలు జరుపుకున్నారు. గారడీ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. లొల్లలో టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. సోమేశ్వరంలో టీడీపీ అమలాపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వైఆర్కే పరమహంస ఆధ్వర్యంలో స్వీట్స్ పంచారు. చంద్రబాబు అధికారం చేపట్టడంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడుస్తుందని 12గ్రామాల్లోప్రజలు సంతోషం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో వుండవిల్లి రాంబాబు, శివరామకృష్ణ, వెలుగుబంట్ల గోపీకృష్ణ, ఇదుగుమిల్లి అరుణ్‌కుమార్, నేతల సురేష్, బర్ల రాజు, కేతా శ్రీను, చల్లా సత్యనారాయణ, జనసేన నేత దేవిశెట్టి చిన్నిలొల్ల ఎంపీటీసీ వైట్ల సతీష్, ఆయ గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కల్యాణ్, ఇతర మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బుధవారం ముమ్మిడివరంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున బాణసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఎన్టీఆర్ విగ్రహాల వద్ద, పార్టీ కార్యాలయాల్లో సంబరాలు చేసుకున్నారు. మోటారుసైకిల్ ర్యాలీ నిర్వహించారు. పలు గ్రామాల్లో ప్రత్యేక స్ర్కీన్లు ఏర్పాటుచేసి ప్రమాణ స్వీకారోత్సవకార్యక్రమాన్ని వీక్షించారు. ఇళ్లల్లో, టీవీలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. పార్టీ ముఖ్యనాయకులంతా గన్నవరం కేశరపల్లి సమీపంలోని ఐటీ పార్కు వద్ద జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి మంగళవారమే తరలివెళ్లగా మరికొంత మంది నాయకులు బుధవారం ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీఎత్తున సంబరాలు జరుపుకున్నారు.

కొత్తపేట: సీఎంగా చంద్రబాబునాయుడు, మంత్రిగా పవన్‌కల్యాణ్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని ప్రతీఒక్కరూ వీక్షించేందుకు స్థానిక సుబ్బరాజు కల్యాణమండపంలో భారీ స్ర్కీన్ ఏర్పాటు చేశారు. అధినేతలు ప్రమాణ స్వీకారం చేస్తుండగా బాణసంచా కాల్చి హోరెత్తించారు. అనంతరం భారీ కేక్‌కట్‌చేసి మిఠాయిలు పంచారు. తెలుగు పార్టీ వ్యవస్థాపకుడు అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కఠంశెట్టి శ్రీనివాస్, ముత్యాల బాబ్జి, రెడ్డి రామకృష్ణ, గుబ్బల మూర్తి, విళ్ల మారుతిప్రసాద్, సలాది చిన్ని, ముద్రగడ్డ సుబ్బారావు, ఆలపాటి కృష్ణమూర్తి, కొప్పిశెట్టి వాసు, బూసి విష్ణు, నిమ్మకాయల చిన్న, తమ్మన సాయిప్రసాద్, రాయి దుర్గారావు, ముత్యాల చినస్వామి, కోటిపల్లి దామోదర్, ముద్రగడ్డ ఫణి, నల్లం బాలా తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా బుధవారం కపిలేశ్వరపురంలో టీడీపీ, జనసేన శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.స్థానిక పెద్దవంతెన వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. బాణసంచాకాల్చి యువత కేరింతలు కొడుతూ వైసీపీ రాక్షస పాలన అంతమైందని నినాదాలు చేశారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్స్ పంపిణీ పంచారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు నామాల బొజ్జియ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అల్లవరం: ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని మండలంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు ఆధ్వర్యంలో మండలం నుంచి అధిక సంఖ్యలో చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి తరలివెళ్లారు. అల్లవరం గుడ్డివానిచింత వద్ద ఏర్పాటు చేసిన స్ర్కీన్‌పై ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఎంపీడీవో బీఎస్ఎస్ కృష్ణమోహన్, తహసీల్దార్ సునీల్‌కుమార్, సర్పంచ్‌లు నడింపల్లి సుబ్రహ్మణ్యంరాజు, రొక్కాల విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, ఉద్యోగులు, డ్వాక్రా సభ్యులు వీక్షించారు. బోడసకుర్రులో సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి-నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుక జరుపుకున్నారు. కొమరగిరిపట్నంతో పాటు పలుచోట్ల స్ర్కీన్లు ఏర్పాటుచేశారు. బాణసంచా కాల్పులతో టీడీపీ, జనసేన కార్యకర్తలు మోటారుసైకిళ్లపై ఊరేగి సందడిచేశారు. రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించడంతో మండలంలో పలుచోట్ల అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.

ఆత్రేయపురం: ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, వివిధ శాఖల మంత్రులు ప్రమాణ స్వీకారం నిర్వహించడంతో పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని పదిహేడు గ్రామాల్లో కూటమి శ్రేణులు విజయోత్సవాలు నిర్వహించారు. భారీ కేక్‌లు కట్‌చేసి వేడుకలు జరిపారు. ఆత్రేయపురం రావిచెట్టు సెంటర్‌లో మండల టీడీపీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు ఏర్పాటుచేసిన ఎల్‌ఈడీ స్ర్కీన్ ద్వారా లైవ్ ప్రసారాలను వందల సంఖ్యలో పార్టీ శ్రేణులు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. కట్టుంగలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దొడ్డపనేని శ్రీధర్ ఆధ్వర్యంలో శివాలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దొడ్డపనేని త్రినాథ్ భారీ కేక్‌ను కట్ చేశారు. అలాగే వివిధ గ్రామాల్లో కూటమి పార్టీ శ్రేణులు భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలు విద్యుత్ వెలుగులతో శోభిల్లాయి. చంద్రబాబు ప్రమాణ స్వీకారం వేళ వాడవాడలా పసుపుమయమైంది.

ఆలమూరు: చంద్రబాబు ప్రమాణ స్వీకారం నేపథ్యంలో ఆలమూరులో భారీ విజయోత్సవాలు నిర్వహించారు. స్థానిక మెయిన్‌రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తదుపరి భారీ బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. జొన్నాడ, గుమ్మిలేరు, మోదుకూరు, చొప్పెల్ల, చింతలూరు, పెదపళ్ల తదితర గ్రామాల్లో విజయోత్సవాలు జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో భారీ స్ర్కీన్ ఏర్పాటు చేసి ప్రమాణస్వీకారోత్సవాన్ని వీక్షించారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆలమూరులో మంత్రిగా జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. పలు గ్రామాల్లో భారీగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవాలు జరుపుకున్నారు.

రాజోలు: నాల్గోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు, మంత్రిగా పవన్‌కల్యాణ్‌లు ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా మండలంలోని గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు బుధవారం ఘనంగా సంబరాలు జరిపారు. రాజోలు ఎన్టీఆర్ విగ్రహం వద్ద రాజోలు ఉపసర్పంచ్ పామర్తి రమణ ఏర్పాటుచేసిన భారీ కేక్‌ను టీడీపీ సీనియర్ నాయకురాలు గేదెల వరలక్ష్మి కట్‌చేయగా కూటమి నాయకులు అందరికీ పంచారు. భారీ ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. శివకోటిలో మామిడిశెట్టివారి గ్రూపులో పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. కాట్రేనిపాడులో కూటమి నాయకులు భారీ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కాండ్రేగుల భవానీ, కాట్న రాజు, అడబాల విజయ్, గుబ్బల కుమార్, రావి మురళీ, కడలి వెంకటరమణారావు, బిక్కిన ప్రసాద్, విశ్రాంత ఎంఈవోలు జొన్నలగడ్డ గోపాలకృష్ణ, బోళ్ల భద్రం, ఎంపీటీసీ దార్ల లక్ష్మీకుమారి, కోఆప్షన్ సభ్యులు షేక్ ఇస్మాయిల్, కోళ్ల వెంకన్న, సర్పంచ్ అడబాల శ్రీను, మాజీ వైస్ ఎంపీపీ అడబాల చంటి, మామిడిశెట్టి ఏసుబాబు, బోళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు. రాజోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్.బాలాజీ పర్యవేక్షణలో స్ర్కీన్ ఏర్పాటు చేయగా చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని కోఆప్షన్ సభ్యుడు షేక్ ఇస్మాయిల్, వైస్ ఎంపీపీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది వీక్షించారు.

అంబాజీపేట: సీఎంగా చంద్రబాబునాయుడు, మంత్రులు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా కూటమి నేతలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. స్థానిక సెంటర్‌లో బాణసంచా కాల్చి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వాకపల్లి దొరబాబు, కోర్లపాటి గోపి, కొప్పినీడి ఈశ్వరరావు, అరిగెల బుజ్జి, సుంకర పేరయ్యనాయుడు, అరిగెల నాని పాల్గొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో చంద్రబాబు ప్రమాణస్వీకార మహోత్సవాన్ని ఎల్‌ఈడీ స్ర్కీన్‌పై ఎంపీడీవో వరలక్ష్మి, వైద్యాధికారి శ్రీనివాస్, ఈవోపీఆర్డీ మమత, ఎంఈవోలు కె.వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, అధికారులు వీక్షించారు.

మండపేట: సీఎంగా చంద్రబాబు, మంత్రుల ప్రమాణ స్వీకారకార్యక్రమాన్ని స్థానిక సూర్యకన్వెన్షన్ హాల్‌లో, తాపేశ్వరంలోని ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఎల్‌ఈడీ స్ర్కీన్లపై టీడీపీ, బీజేపీ,జనసేన శ్రేణులు, అభిమానులు, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు వీక్షించారు. గ్రామాల్లో పలు చోట్ల ఎల్‌ఈడీ స్ర్కీన్స్‌పై ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని వీక్షించారు. పలు చోట్ల బాణసంచాకాల్చి అభిమానులు మిఠాయిలు పంచారు.



రావులపాలెం: ఊబలంకలో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ శ్రేణులు

సీఎం సెక్రటరీని కలిసిన మల్లాడి



యానాం, జూన్12: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సీఎంవో కార్యాలయంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రను మర్యాదపూర్వకంగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు కలిశారు. రవిచంద్ర కాకినాడ కలెక్టర్‌గా పనిచేసినప్పుడు యానానికి మంచి సహాయ సహకారాలు అందించడంతో ఆయనతో మల్లాడి స్నేహ సంబంధాలు కలిగి ఉన్నారు. విజయవాడలోని నివాసంలో రవిచంద్రను కలిసి సత్కరించి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాల్గోసారి ప్రమాణస్వీకారం చేయడంపై సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందన లేఖను పుదుచ్చేరి సీఎం ఎన్.రంగసామి పంపారు.

బాబు ప్రమాణ స్వీకారానికి తరలిన కూటమి శ్రేణులు

రాజోలు, జూన్ 12: కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని ఐటీ పార్కు వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి రాజోలు నుంచి బస్సులో కూటమి టీడీపీ అంగన్‌వాడీ, డ్వాక్రా, జిల్లా మహిళా అధ్యక్షురాలు మోకా పార్వతి, టీడీపీ నాయకులు చెల్లింగి శ్రీను తరలివెళ్లారు.

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం నుంచి కూటమి శ్రేణులు కేసరపల్లిలో జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లారు. సఖినేటిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్ర్కీన్‌పై అధికారులు, సిబ్బంది, నాయకులు సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని వీక్షించారు. గ్రామాల్లో బాణసంచాకాల్చి కేక్‌లుకట్‌చేసి సంబరాలు చేసుకున్నారు.

అంబాజీపేట: విజయవాడ కేశరపల్లి మేధ ఐటీ పార్కులో జరిగిన సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి మండల నుంచి ప్రత్యేక బస్సులు, కార్లు, వాహనాల్లో కూటమి నాయకులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో దాసరి వీరవెంకట సత్యనారాయణ, గణపతి వీరరాఘవులు, చిన్నం బాలవిజయరావు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, బొంతు పెదబాబు, దొమ్మేటి సాయికృష్ణ, గుడాల ఫణి, గుబ్బల సురేష్‌కుమార్, అరిగెల సూరిబాబు, సర్పంచ్ జల్లి బాలరాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రావులపాలెం, జూన్ 12: ఈతకోట సెక్షన్ పరిధిలో 33కేవీ లైన్లు మరమ్మతులు నేపథ్యంలో గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ ఎం.రవికుమార్ తెలిపారు. గోపాలపురం, ఈతకోట, ముమ్మిడివరప్పాడు, లక్ష్మీపోలవరం, పొడగట్లపల్లి, మట్లదొడ్డి, దేవరపల్లి, వేదురేశ్వరం, కోసూరినగర్, గరువు, కేతారాజుపల్లి, చెల్లిరేవు గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

షమ్మీ క్రికెట్ టోర్నమెంట్ విజేత అంబేడ్కర్ లెవన్స్

యానాం,జూన్12: యానాంలో పుదుచ్చేరి క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షమ్మీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా అంబేడ్కర్ లెవన్స్ జట్టు, రన్నర్‌గా నాగా లెవన్స్ జట్టు నిలిచాయి. స్థానిక మెట్టకుర్రు ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఈటోర్నీలో పది జట్లు పాల్గొన్నాయి. నాకౌట్ లీగ్ పద్ధతిలో జరుగుతున్న పోటీల్లో బుధవారం అంబేడ్కర్ లెవన్స్-నాగా లెవన్స్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. బ్యాటింగ్ చేసిన అంబేడ్కర్ లెవన్స్ 182పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చెసిన నాగాలెవన్స్ 110 పరుగులకే ఆలవుట్ అయింది. తృతీయ స్థానం కోసం కేవీఆర్-అగ్నిలైన్స్ మధ్య జరిగిన పోటీలో కేవీఆర్ జట్టు విజయం సాధించింది. పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్వీరాజశేఖర్ విజేతలకు, రన్నర్లకు ట్రోఫీలు అందజేశారు. ఈపోటీలను యానాం క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.రమేష్, కె.సుబ్బరావు, చిట్టి, ప్రసాద్, ఆర్గనైజింగ్‌కమిటీ ప్రతినిధి పి.సుమన్‌బాబు, సత్యం, జయచంద్ర, సత్యనారాయణ, ప్రసాద్, చింతా వెంకన్న పర్యవేక్షించారు.

గజమాల యాత్రను విజయవంతం చేయాలి

మామిడికుదురు, జూన్ 12: అప్పనపల్లి బాలబాలాజీ స్వామి కల్యాణోత్సవాల్లో భాగంగా ఈనెల17న జరగబోయే మొల్లేటి రామస్వామి మహాగజమాల యాత్రను విజయవంతం చేయాలని శెట్టిబలిజ సంఘ మండల అధ్యక్షుడు కాండ్రేగుల శ్రీనివాస్ కోరారు. గజమాల యాత్రకు సంబంధించి కరపత్రాలను మండలంలోని అన్ని గ్రామాల్లో తిరిగి బుధవారం పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో శెట్టిబలిజ సంఘీయులు గజమాల యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వాసంశెట్టి శంకరరావు, కడలి నూకరాజు, పెచ్చెట్టి సత్యచంద్ర, నయినాల కాశీ, పితాని సురేంద్ర, జోగి రామకృష్ణ, మొల్లేటి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

గెడ్డం గీయించుకున్న టీడీపీ నాయకుడు

చంద్రబాబుకు రిమాండు రోజున శపథం

రామచంద్రపురం(ద్రాక్షారామ), జూన్ 12: చంద్రబాబును రాజమహేంద్రవరం జైలుకు తరలించిన సందర్భంలో చంద్రబాబు సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజున గెడ్డం తీయించుకుంటానని రామచంద్రపురానికి చెందిన టీడీపీ నాయకులు కొసన శ్రీనివాసరావు అలియాస్ బ్రహ్మం శ్రీను శపథం చేశాడు. బుధవారం సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో స్థానిక సెలూన్ షాపులో శ్రీనివాస్ గెడ్డం గీయించుకున్నాడు.

జేవీఎల్‌కు డాక్టరేట్ ప్రదానం

ముమ్మిడివరం, జూన్ 12: రాణేలంక మొల్లికి చెందిన విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయుడు జేవీఎల్ నరసింహారావుకు హర్యానా మేజిక్, ఆర్ట్ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. సామాజిక సేవా రంగంలో నలభై ఏళ్లుగా చేసిన విశేష కృషికి, అంతర్జాతీయ అవార్డులు పొంది ప్రపంచ రికార్డులు సాధించిన జేవీఎల్‌కు ఈఅవార్డు లభించింది. పాఠశాల విద్య ప్రాంతీయ సంచాలకురాలు జి.నాగమణి నుంచి బుధవారం డాక్టరేట్‌ను అందుకున్నారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: --
వెంకటరమణ	: మనమే
శ్రీలలిత	: రక్షణ
శేఖర్ స్ర్కీన్-1	: ప్రేమించొద్దు
శేఖర్ స్ర్కీన్-2	: బ్యాడ్‌బాయ్స్
రమా	: గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
గణపతి	: బాక్
వెంకటపద్మావతిస్ర్కీన్-1	: సత్యభామ
వెంకటపద్మావతి స్ర్కీన్-2	: భజే వాయువేగం

19న శివకోడు ఐటీఐలో జాబ్‌మేళా

అమలాపురం టౌన్, జూన్ 12: ప్రముఖ ప్రైవేటు కంపెనీల్లో పనిచేసేందుకు ఈనెల19న శివకోడు చైతన్య ప్రైవేటు ఐటీఐలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారిణి యి.వసంతలక్ష్మి తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సర్టిఫికెట్లు, బయోడేటా జిరాక్సు కాపీలతో 19వ తేదీ ఉదయం 10.30గంటలకు ఐటీఐలో హాజరు కావాలన్నారు. తోషిబా కంపెనీలో 200మంది టెక్నీషియన్లు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్సులో 105మంది సేల్స్ ఆఫీసర్లు, దక్కన్ ఫైన్ కెమికల్స్‌లో వంద ట్రైనీ కెమిస్ట్‌లు, వివిధ కంపెనీల్లో 240పోస్టులను భర్తీ చేసేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఐటీఐ చదివిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు సెల్ 8121838392ను సంప్రదించాలన్నారు.

పవన్‌పై పోస్టుపెట్టిన వ్యక్తిపై కేసు

కె.గంగవరం, జూన్ 12: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అసభ్యకర పోస్టు పెట్టిన భట్లపాలిక శివారు రావిదొడ్డిపేటకు చెందిన కూరాడి వెంకటరమణపై కేసు నమోదుచేసినట్లు పామర్రు ఎస్ఐ కె.జానీబాషా చెప్పారు. జనసేన మండల నాయకులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

వేగుళ్లకు ఘన స్వాగతం

మండపేట, జూన్12: విజయవాడలో జరిగిన మంత్రివర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని మండపేట వచ్చిన ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావుకు కూటమి నేతలు బుధవారం రాత్రి ఘనస్వాగతం పలికారు. కేపీరోడ్డు మీదుగా కాలినడకన పార్టీ శ్రేణులతోకలిసి పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. వేగుళ్లకు అడుగడుగునా పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు.

పురపాలక సంఘ కార్యాలయం, రామచంద్రపురం
ఆర్.ఒ.సి.నెం.821/2000-ఏ2 తేది:10-06-2024
బహిరంగ వేలము నోటీసు
రామచంద్రపురం పురపాలక సంఘము పరిధిలో గల వివిధ ప్రదేశాలలో గల కొబ్బరి చెట్లు, మామిడి చెట్లు, పనస చెట్లు, చింత చెట్లు మరియు ఉసిరి చెట్లు మొత్తం 190 చెట్లు గలవు. సదరు చెట్ల ఫలసాయము అనుభవించే హక్కు 3 సంవత్సరముల కాలమునకు ప్రతి సంవత్సరము కిస్తు చెల్లించు పద్ధతి పై ది.18-06-2024వ తేదీ ఉదయం 11:00 గం లకు శ్రీ కమీషనరు వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని పురపాలక సంఘ కార్యాలయము నందు 190 చెట్లకు బహిరంగ వేలము నిర్వహించబడును. కావున వేలములో పాల్గొనే వ్యక్తులు ఇతర సమాచారం ఆఫీసు పని వేళలలో మున్సిపల్ రెవెన్యూ సెక్షన్ నందు తెలుసుకొనవచ్చును.
కమీషనరు,
రామచంద్రపురం పురపాలక సంఘం

SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండీ,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్ 2),భవనం సంఖ్య 02,బిరం క్యూ పార్క్,జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710
గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు
ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారు ఆభరణాల యొక్క వేలంపాటను మేము తేది. 20.06.2024 నాడు వేలం వేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యల ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో ఏదైనా వేలం నుండి తొలగించుటకు మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదీని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
AMLPMPJ2312200002	MEESALAKONDAYYA	MMDVMPJ2312200001	KETANI GANGABHAVANI
MMDVMPJ2312160002	VEERA BRAHMAM TALABATTULA	MMDVMPJ2312060001	VENKATAREDDY MOKA
		MMDVMPJ2312060004	RAMARAO MUDIDUDDI
MMDVMPJ2312110008	AYYANNA POLISETTI	RAZOLPJ2312080003	SWATHI DURGA KATTA
MMDVMPJ2312110009	AYYANNA POLISETTI	MNDP1PJ2312180002	JOGI SUBBAIAH

క్రింద ఉదహరించిన చిరునామా వద్ద వేలం వేయడం జరుగుతుంది: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, జోనల్ ఆఫీస్, రెండవ అంతస్తు,కోటిపల్లి బస్టాండ్ఎదురుగా, ఇన్నీస్‌పేట, రాజమండ్రి, 533101.వేలం సమయం:11.00 AM
మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ డి.రఘు రామరాజు ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.
తేది: 12.06.2024 సం/- అధీకృత అధికారి
స్థలం: రాజమండ్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్